ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

రాజన్న సిరిసిల్ల
3★★★ జిల్లా వార్తలు
సోమవారం 17 జూన్ 2024

రంగరాయిని చెరువు ఆక్రమణ
- సంరక్షించాలని తండావాసుల విజ్ఞప్తి - 6లో..

యారన్ సబ్సిడీ
యథావిధిగా అందించాలి - 6లో..

ఆక్వాహబ్‌పై సందిగ్ధం


అడుగంటిన జలాలతో మిడ్ మానేరు ప్రాజెక్ట్

- మిడ్ మానేరు కేంద్రంగా సన్నాహాలకే పరిమితం
- గత ప్రభుత్వంలో అమెరికాతోపాటు దేశీయ సంస్థలతో ఒప్పందం
- రూ.2 వేల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు అయోమయం
- కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవాంతరాలు
- మిడ్‌మానేరులో అడుగంటిన జలాలు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

నిత్యం నీటి మీద పోరాటం చేసే మత్స్యకారులతోపాటు పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూసిన వారికి నిరాశే మిగిలింది. సిరిసిల్ల మిడ్ మానేరు ప్రాజెక్ట్‌కు అనుసంధానంగా గత ప్రభుత్వ హయాంలో ప్రారంభోత్సవం వరకు వెళ్లిన ఆక్వాహబ్ కొత్త ప్రభుత్వంలో ముందుకు సాగుతుందా? లేదా?అనే సందిగ్ధం నెలకొంది. ప్రతిపాదనలతోనే నిలిచిపోయినట్లేనా? అనే అయోమయం వ్యక్తం అవుతోంది. జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు, అన్నపూర్ణ అనంతగిరి, నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్‌లో నీటితో కళకళలాడాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఏర్పడిన అవాంతరాలు ఏర్పడడం, ప్రాజెక్ట్‌లో నీళ్ల డెడ్ స్టోరేజీకి చేరడంతో జలకళ లేకుండా పోయింది. దీనికి అనుసంధానంగా ఏర్పాటయ్యే పలు ప్రాజెక్ట్‌లు నిలిచిపోయాయి. ఇందులో ప్రధానంగా మిడ్ మానేరు ప్రాజెక్ట్ వద్ద అంతర్జాతీయ స్థాయిలో ఫ్రెష్ వాటర్ ఇంటిగ్రేటెడ్ ఆక్వాహబ్ ఏర్పాటుకు చేసిన హడావుడి నిలిచిపోయింది. మత్స్య పరిశ్రమ అభివృద్ధితోపాటు ఫిషరీష్ యూనివర్సిటీ ఏర్పాటు వరకు


మిడ్ మానేరు ప్రాజెక్ట్ (ఫైల్)

జరిగే పనులు ఆగిపోయాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గతేడాది జూలై శంకుస్థాపన చేసే విధంగా చర్యలు చేపట్టినా ఎన్నికలు ముందుకు రావడంతో నిలిచిపోయింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు టీఎస్‌ఐఐసీ ఉన్నతాధికారుల సమీక్ష నిర్వహించినా ఆక్వాహబ్‌పై మాత్రం స్పష్టత రాలేదు.

● 367 ఎకరాల్లో భూ సేకరణ

జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్ కేంద్రంగా 365 ఎకరాల్లో దాదాపు 600 యూనిట్లు ఆక్వాహబ్ కోసం ఏర్పాటు చేయడానికి భూ సేకరణ పూర్తి చేశారు. అమెరికాకు చెందిన ఫిషింగ్ సంస్థతో పాటు దేశీయ సంస్థలు ఫ్రెష్ టు హోం, అనందా గ్రూప్, సీపీ ఆక్వా గ్రూప్‌లతో రూ.2 వేల కోట్లతో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ ఒప్పందాలు చేసుకుంది. ప్రభుత్వం కూడా టీఎస్ ఐఐసీ ద్వారా రూ.102.9 కోట్లతో అభివృద్ధి పనులు చేసేలా ప్రతిపాదనలు రూపొందించింది. మిడ్ మానేరు వద్ద ఆక్వాహబ్ ఏర్పడడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 వేల మందికి ఉపాధి లభిస్తుందని అప్పటి ప్రభుత్వం భావించింది. ప్రస్తుతం మిడ్ మానేరులో 27.50 టీఎంసీలకు సామర్థ్యానికి 5.62 టీఎంసీలు మాత్రమే నీటి నిల్వ ఉంది. తాగునీటి అవసరాలకు మాత్రమే ఉపయోగిస్తున్నారు. ఎండిన రిజర్వాయర్ పరిస్థితితో ప్రస్తుత కంపెనీలు పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోంది. ఆక్వారంగంపై ఎలాంటి దృష్టి సారిస్తుందనే ఆసక్తి సిరిసిల్ల ప్రాంతంలో ఏర్పడింది.

బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

- 'రాజన్న' ను దర్శించుకున్న సందీప్‌కుమార్ ఝా


బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్

సిరిసిల్ల జూన్ 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్‌గా సందీప్‌కుమార్ ఝా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం వద్ద నూతన కలెక్టర్‌కు అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ స్వాగతం పలికారు. ఆనంతరం చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను అధికారులు కలిశారు. మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు వేములవాడలో రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజల చేశారు. ఆలయ ఈవో రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. కలెక్టర్‌కు ఆలయ ఇన్‌చార్జి ఈవో రామకృష్ణ, అడిషనల్ కలెక్టర్‌లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమి, ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ మహేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పూల మొక్కలను అందజేశారు.


వేములవాడలో పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

పాఠశాలల్లో అభివృద్ధి పనులు..

బిల్లుల కోసం ఎదురుచూపులు


చందుర్తిలో పూర్తయిన పాఠశాల భవనం

- 'మన ఊరు- మన బడి' పాఠశాలల ఎంపిక
- పనులు పూర్తి చేసిన సర్పంచులు
- బిల్లులు రాక ఆందోళన
- ఇప్పించాలని విజ్ఞప్తి

చందుర్తి, జూన్ 16 : ప్రభుత్వాలు నాణ్యమైన విద్యను అందిస్తే సమాజంతోపాటు ఆ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాంటి సదుద్ధేశంతో గత ప్రభుత్వం 'మన ఊరు, మన బడి' కార్యక్రమం కింద మండలంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసింది. మౌలిక సదుపాయాల కల్పనతోపాటు డైనింగ్ హాల్, ఎలక్ట్రికల్ పనులు, కాంపౌండ్ వాల్, తరగతి గదుల మరమ్మతు వంటి పనులు చేయ తలపెట్టింది. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయించాయి. చందుర్తి మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంపిక చేసింది. పాఠశాలల అభివృద్ధి పనులను ఆయా గ్రామాల సర్పంచులకు అప్పగించింది. అయితే పనులు పూర్తి చేసి సంబంధిత అధికారులతో రికార్డు చేయించినా బిల్లులు రావడం లేదని మాజీ సర్పంచులు వాపోతున్నారు. పనులు వేగంగా పూర్తి చేయడం కోసం అప్పులు చేశామని, వడ్డీలు కట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు రావాల్సిన బిల్లులను ప్రభుత్వం చెల్లించకుంటే వడ్డీల భారంతో మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతామని వాపోతున్నారు.


పూర్తయిన కిచెన్ షెడ్డు

బిల్లులు విడుదల చేయాలి



- సిరికొండ ప్రేమలత, మాజీ సర్పంచ్,చందుర్తి

గత ప్రభుత్వ హయాంలో 'మన ఊరు, మన బడి' కార్య క్రమం కింద చందుర్తి ప్రాథమిక పాఠశాల ఎంపికైంది. టాయిలెట్లు, తరగతి గది, కిచెన్ షెడ్, ఎలక్ట్రికల్ పనులు, పాఠశాల చుట్టూ ప్రహరీ పనులను పూర్తి చేశాం. ఈజీఎస్ నిధుల నుంచి కొంత బిల్లులు వచ్చినా ఇంకా లక్షల్లో రావాల్సి ఉంది. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక పోతున్నాం. కొత్త ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. పెం డింగ్ బిల్లులు విడుదల చేయాలి.

వేములవాడలో భక్తుల సందడి


భక్తులతో కోలాహలంగా రాజన్న ఆలయం

వేములవాడ టౌన్, జూన్ 16: వేమలవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో రాజన్న ఆలయ ప్రాంగణం రద్దీగా మారింది. భక్తులు ఉదయం కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన భక్తులు పార్వతిపరమేశ్వరులను దర్శించుకొని తరించారు. అనంతరం కోడెమొక్కు చెల్లించుకొని అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈవో రామకృష్ణ నేతృత్వంలో ఆలయ ప్రోటోకాల్ పీఆర్వో సిరిగిరి శ్రీరాములు, సూపరింటెండెంట్‌లు అల్లి శంకర్, సంకెపల్లి పవన్ కుమారు ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాజన్న ఆలయానికి వచ్చి ఓ బాలుడు మోకాళ్లపై ఆలయ ప్రధాన మెట్లు ఎక్కుతూ వచ్చిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.


రాజన్న దర్శనం కోసం బారులుదీరిన భక్తులు

కాంగ్రెస్‌తోనే మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, జూన్ 16 : మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్‌లోని ఈలియబాద్‌లోని మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నోట్‌బుక్స్, క్యాష్ అవార్డు పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటు మున్నూరుకాపులు ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకుపోతోందన్నారు. అనంతరం మున్నూరు కాపు సంఘం నాయకులు ప్రభుత్వ విప్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నేతలు వెంకటేశ్వర్‌రావు, వెంకటరావు, కస్తూరి శ్రీధర్, పుప్పాల జ్యోతిరాణి, యశ్వంత్‌రావు తదితరులు ఉన్నారు.


బహుమతి అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణను సన్మానిస్తున్న న్యాయవాదులు

శిక్షణ తరగతులకు తరలిన
వేములవాడ న్యాయవాదులు

వేములవాడ టౌన్, జూన్ 16 : రంగారెడ్డి జిల్లాలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే కొత్త చట్టాలపై శిక్షణ తరగతులకు వేములవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిమినల్ చట్టాలపై, వృత్తిలో మెళకువలపై అవగాహన కల్పించారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణను న్యాయవాదులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, న్యాయవాదులు సత్యనారాయణరెడ్డి, అనిల్ కుమార్, కిషోర్‌రావు, సుధాకర్‌రెడ్డి, నక్క దివాకర్, బొడ్డు ప్రశాంత్, నర్సింగరావు, పంపరి శంకర్, పద్మ, సుజాత, అన్నపూర్ణ ఉన్నారు.

మందగించిన రియల్ ఎస్టేట్

- వెంచర్లకు బ్రేక్
- అపార్ట్‌మెంట్‌ల వైపు చూపు
- భూముల విలువల పెంపుపై సర్వత్రా చర్చ
- ఆగస్టు ఒకటి నుంచి పెంచే యోచనలో ప్రభుత్వం

సిరిసిల్ల క్రైం, జూన్ 16: జిల్లాలో రియల్ ఎస్టేట్ మందగించింది. జిల్లాలో వెంచర్‌లకు బ్రేక్ పడింది. ప్రస్తుతం అపార్ట్‌మెంట్‌ల వైపు రియల్టర్‌లు చూస్తున్నారు. దీంతో రిజిస్ట్రేషన్‌ల సంఖ్య తగ్గింది. సిరిసిల్ల జిల్లాగా ఏర్పడిన తొలి ఏడాది నుంచే రియల్ ఎస్టేట్ రంగం పరుగులు పెట్టింది. మరోవైపు ఆగస్టు ఒకటి నుంచి భూముల విలువల పెంపుపై ప్రభుత్వం దృష్టి పెట్టడంతో సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇప్పటికే 2022లో రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ప్రభావం చూపింది. మళ్లీ భూముల విలువలు పెంచితే వ్యాపారం మరింత క్షీణించే అవకాశం లేకపోలేదు.

క్రమేపీ తగ్గుతున్న రిజిస్ట్రేషన్‌లు

జిల్లాలో రిజిస్ట్రేషన్‌లు క్రమేపీ తగ్గుతున్నాయి. జిల్లాలో ఈ సారి స్టాంపులు, రిజిస్ట్రేషన్‌ల శాఖ పెరిగిన చార్జీల ప్రకారం నిర్దేశించిన ఆదాయ లక్ష్యాన్ని చేరుకున్నప్పటికీ రిజిస్ట్రేషన్‌ల సంఖ్య తగ్గింది. గత రెండేళ్ల నుంచి సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో కొత్త వెంచర్లు పెట్టలేదు. పాత వెంచర్లలోని ప్లాట్ల క్రయవిక్రయాలే సాగుతున్నాయి. ఇందులోనూ లే-అవుట్, నాలా సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో రిజిస్ట్రేషన్‌లు కావడం లేదు. 2023 ఏప్రిల్ 1, 2023నుంచి మార్చి 31, 2024 వరకు సిరిసిల్లలో 11,117 దస్తావేజులు రిజిస్ట్రేషన్ కావడంతో రూ.19.30కోట్ల ఆదాయం సమకూరింది. వేములవాడలో ఇదే ఏడాది 9019 దస్తావేజులు రిజిస్ట్రేషన్ కాగా రూ.18.75కోట్ల ఆదాయం వచ్చింది. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. సిరిసిల్లకు సొంత భవనం ఉండగా వేములవాడలో అద్దె భవనంలో కొనసాగుతోంది. ఇందులో వ్యవసాయభూములు ధరణి ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తుండగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఓపెన్‌ప్లాట్లు, హౌస్‌ప్లాట్లు డాక్యుమెంట్లు



సిరిసిల్ల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం

కాకుండా ఫ్రాంక్లింగ్, జ్యూడిషియల్ స్టాంపుల ద్వారా ఆదాయం వస్తుంది.

నిలకడగా భూముల ధరలు

జిల్లాలో రియల్ ఎస్టేట్ మందగించడంతో భూముల ధరలు నిలకడగా ఉన్నాయి. స్థిరాస్తి వ్యాపారం అంతంత మాత్రమే కొనసాగుతున్నా ధరలు ఏమాత్రమూ తగ్గడంలేదు. రెండేళ్ల క్రితం ఉన్న భూముల ధరలే కొనసాగుతున్నాయి. ప్రధానంగా జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతోపాటు ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువగా ఉంటుంది. జిల్లా కేంద్రమైన సిరిసిల్ల, పుణ్య క్షేత్రమైన వేములవాడలో భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వాణిజ్యపరంగా ఎకరాకు రూ.కోటి నుంచి 3.50కోట్ల వరకు చేరుకుంది. గ్రామాల్లో వ్యవసాయ భూముల ధరలు ఎకరాన రూ.15 నుంచి రూ.35 లక్షల వరకు పలుకుతుంది. దీంతో ప్లాట్ల క్రయవిక్రయాలు లేక రియల్టర్లు అపార్ట్‌మెంట్‌ల వైపు మొగ్గుచూపుతున్నారు.

తగ్గిన రూ. 2.96 కోట్ల ఆదాయం

జిల్లాలోని సిరిసిల్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గడిచిన ఆర్థికసంవత్సరం కంటే ఈ సారి రూ.2.96కోట్ల ఆదాయం తగ్గింది. 2021-22 ఆర్థిక సంవత్సర ఆదాయం రూ. 17.50కోట్లు సాధించగా, 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ. 22.26కోట్ల ఆదాయాన్ని సాధించి రికార్డు నెలకొల్పింది. 2023-24లో రూ.19.30కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. దీంతో గతంలో కంటే రూ. 2.96కోట్ల ఆదాయం పడిపోయింది. గడిచిన నాలుగు సంవత్సరాల సిరిసిల్ల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఆదాయం వివరాలు ఈవిధంగా ఉన్నాయి.



నరసింహుడి సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, జూన్ 16: ధర్మపురి లక్ష్మీ నరసింహుని సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. జేష్ఠ శుద్ధ దశమి తోడుగా సెలవు దినం కావటం వల్ల క్షేత్రానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. అక్కడి నుండి భక్తులు నేరుగా శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, అను బంధ ఆలయాలకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. భక్తులు వివిధ రకాల పూజల టిక్కెట్లు కొనుగోలు చేశారు. అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్య కళ్యాణం పూజలు చేయించారు. యమధర్మరాజు ఆలయం వద్ద భక్తులు గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. అందంగా పూలతో స్వామి వారలను అలంకరణ చేశారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ మంత్రోచ్చరణల మధ్య అర్చకులు నిత్య పూజలు అబిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచారి, నరసింహమూర్తి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.


స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

విద్యుదాఘాతంతో మూడు ఎడ్లు మృతి

బీర్‌పూర్, జూన్ 16: బీర్‌పూర్ మండలం కండ్లపల్లి గ్రామ శివారులో ఆదివారం ఉదయం విద్యుదాఘాతంతో మూడు ఎడ్లు మృత్యువాత పడ్డాయి. శనివారం రాత్రి ఈదురు గాలులకు తుంగూర్ కండ్లపల్లి గ్రామాల మధ్య ఉన్న విద్యుత్ స్థంభాలు విరిగి పడి పోయాయి. కండ్లపల్లి గ్రామానికి చెందిన నారపాక సుధాకర్, నారపాక లక్ష్మీనారాయణ, పూదరి రాయమల్లుకు సంబంధించిన ఎడ్లు మేత కోసం వెళ్తూ విద్యుత్ వైర్లకు తగలడంతో షాక్ కొట్టి మృతి చెందాయి. విద్యుత్ శాఖ అధికారులు మృతి చెందిన ఎడ్లను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మల్లాపూర్, జూన్ 16: మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన గంధం లింగన్న(50)అను వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గంధం లింగన్న కొన్ని రోజుల నుంచి కిడ్నీ సమస్యతో బాధ పడుతున్నాడు. ఈనెల 13న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. లింగన్న భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి















అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- విదేశాలకు భారీ వాహనాల ఎగుమతి
- అదుపులోకి తీసుకున్న వరంగల్ పోలీసులు
- 70 లక్షల విలువైన ఐదు కార్లు స్వాధీనం

మట్టెవాడ, జూన్ 16: ఫైనాన్షియర్ల ముసుగులో కార్లు, టిప్పర్లు, జేసీబీ వంటి భారీ వాహనాలను మోసపూరితంగా కొనుగోలు చేసి నెదర్లాండ్, దక్షిణాఫ్రికా, కాంబోడియా వంటి దేశాలకు విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి తెలిపారు. ఆదివారం వరంగల్ మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తురకలకుంట గ్రామానికి చెందిన వరికుప్పల దశరథ్, పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం వసంతనగర్ చిన్నదుర్గం సందాన్, రంగారెడ్డి జిల్లా మేడ్చల్ మండలం జగద్గిరిగుట్టకు చెందిన కొశెట్టి రాకేశ్, హైదరాబాద్ సంతోష్‌నగర్ ఓల్డ్ సిటీకి చెందిన మహ్మద్ జాబీర్‌లు ఈ దందాకు తెరలేపారన్నారు. వీరు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో... ఆర్థిక ఇబ్బందుల కారణంగా భారీ వాహనాలు అమ్మకానికి పెట్టుకున్న కొంతమంది యజమానుల నుంచి వాహనాలు కొనుగోలు చేసేవారని చెప్పారు. వాటికి సంబంధించిన ఈఎంఐలు తామే కడతామని నమ్మించేవారన్నారు. అలా కొన్న వాహనాలను ఇతరులకు విక్రయించడమో లేక స్క్రాప్ కింద అమ్మడమో చేసేవారని వివరించారు. అలాగే ముంబాయిలోని కొన్ని బృందాల ద్వారా విదేశాలకు ఎగుమతి చేసేవారని డీసీపీ వెల్లడించారు. ముఠా సభ్యులు గతంలో హైదరాబాద్ పోలీసులకు పట్టుబడి సుమారు 16 నెలలు జైలుకు వెళ్లారని, విడుదలయ్యాక కూడా అదే తరహాలో నేరాలకు పాల్పడుతున్నారని స్పష్టం చేశారు. 2023లో వరంగల్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో సుమారు నాలుగున్నర కోట్ల విలువైన వాహనాలను మోసపూరితంగా తీసుకొని నెదర్లాండ్, సౌతాఆఫ్రికా, కాంబోడియా లాంటి దేశాలకు ఎగుమతి చేశారని తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున వరంగల్ హనుమాన్‌జంక్షన్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకొని, 5 కార్లను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

'నాలా' ఎలా?



(మొదటి పేజీ తరువాయి)

చెల్లించాలి. ధరణి రాక ముందు ఆర్డీవో స్థాయిలో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేస్తూ నాలా చార్జీలు వసూలు చేసే వారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో భూముల విలువ ఆధారంగా 5శాతం, జీహెచ్ఎంసీ పరిధిలో 9శాతం చొప్పున తీసుకునేవారు. కానీ, తెలంగాణ ఏర్పాటు తర్వాత ధరణిని తీసుకొచ్చిన అప్పటి ప్రభుత్వం.. నాలా చార్జీలు చెల్లించేందుకు తొలుత ఆప్షన్ ఇవ్వలేదు. ఆ తర్వాత ఇచ్చినా.. ధరణిలో నమోదై ఉండి, ఎకరాలు, గుంటల చొప్పున నమోదై ఉన్న భూములకు మాత్రమే అవకాశం కల్పించింది. అనధికార లేఅవుటల్లో గజాల చొప్పున ఓపెన్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అలాంటి ఆప్షన్ లేకుండా పోయింది. ఉదాహరణకు ఒక ఊరి శివారులో వ్యవసాయ భూమి ఉంటే.. ధరణిలో అది ఫలానా సర్వే నంబర్‌లో ఉందని పేర్కొంటూ దాని విస్తీర్ణం ఎకరాలు, గుంటల్లో ఉంటుంది. ప్రస్తుతం ఇలాంటి భూమిని మాత్రమే వ్యవసాయేతర భూమిగా కన్వర్షన్ చేసుకునే వీలుంది. గతంలోనే లేఅవుట్‌గా మార్చి, సదరు భూమిని గజాల చొప్పున వేర్వేరు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసి ఉంటే.. ధరణిలో అది హౌసింగ్ సైట్ అనే పేరుతో చూపిస్తోంది. ఇలాంటి భూమికి నాలా చార్జీలు చెల్లించే అవకాశం లేకుండా పోయింది. దీంతో దశాబ్దాల క్రితం భూములు కొనుగోలు చేసిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆప్షన్ లేక సతమతం..

గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు శివారు ప్రాంతాల్లో దశాబ్దాల క్రితమే పెద్దఎత్తున అనధికార లేఅవుట్లు వెలిశాయి. వాటిలో ఓపెన్ ప్లాట్లను వేలాది మంది కొనుగోలు చేశారు. ఆయా స్థలాల్లో భవన నిర్మాణ అనుమతులకు వెళ్లిన సందర్భంలో భూమి విలువలో ఎల్ఆర్ఎస్ చార్జీల కింద 30శాతం, నాలా చార్జీల కింద మరికొంత వసూలు చేసే వారు. దీనికితోడు జీహెచ్ఎంసీ పరిధిలోనైతే చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్(సీఎల్‌యూ) పేరిట చార్జీలు తీసుకునేవారు. అయితే, తెలంగాణ ఏర్పాటు తర్వాత హెచ్ఎండీఏలో భవన నిర్మాణ అనుమతుల కోసం వెళ్లినప్పుడు కేవలం ఎల్ఆర్ఎస్ చార్జీలు మాత్రమే తీసుకుంటున్నారు. సదరు స్థలానికి నాలా చార్జీలు చెల్లించకపోతే.. ఆ ఫీజు చెల్లించి పత్రాన్ని తీసుకురావాలని సూచిస్తున్నారు. ధరణి వచ్చిన తర్వాత గుంటలు, ఎకరాల్లో ఉన్న భూముల కన్వర్షన్‌కు మాత్రమే ఆప్షన్ ఇచ్చిన ప్రభుత్వం... గజాల్లో ఉన్న స్థలాలకు సంబంధించిన ఆప్షన్ ఇవ్వకపోవడంతో చిన్న, మధ్య తరహా డెవలపర్లు, బిల్డర్లు తీవ్రంగా సతమతమవుతున్నారు. ఈ విషయమై గత ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ అసోసియేషన్ల ప్రతినిధులు అనేక మార్లు సంప్రదించినా.. ఫలితం దక్కలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి.. గజాల్లో ఉన్న స్థలాలకూ నాలా చార్జీలు తీసుకొని, భవన నిర్మాణ అనుమతులు ఇప్పించాలని వారు కోరుతున్నారు. దీన్ని అమలు చేస్తే ప్రభుత్వానికి రూ.వెయ్యి కోట్లకుపైగా ఆదాయం వస్తుందని పేర్కొంటున్నారు.

సమస్యను పరిష్కరించాలి

హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని అనధికార లేఅవుట్లలో భవన నిర్మాణాలు చేపట్టేందుకు పదేళ్లుగా పలువురు డెవలపర్లు, బిల్డర్లు ప్రయత్నం చేస్తున్నారు. కానీ అనుమతులు రాకపోవడంతో ఆయా స్థలాలన్నీ నిరుపయోగంగా మారుతున్నాయి. గత ప్రభుత్వంలో ధరణి తీసుకొచ్చి అదనపు చార్జీలను విధించి ఆదాయాన్ని పొందేందుకు రకరకాల మార్గాలను అప్పటి అధికారులు అన్వేషించారు. కానీ, ఆదాయం వచ్చే మార్గాలను గాలికి వదిలేసి.. ఉన్న చార్జీలను పెంచే ప్రయత్నం చేశారు. కొత్త ప్రభుత్వమైనా స్పందించి రియల్ ఎస్టేట్ రంగానికి గుదిబండగా మారిన నాలా సమస్యను పరిష్కరించాలి.

- ఎం.ప్రేమ్‌కుమార్,
వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్

ఏఎఫ్‌సీఎస్‌పై నిరాధార ఆరోపణలు: టీజీఎస్ఆర్టీసీ

హైదరాబాద్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టం(ఏఎఫ్‌సీఎస్)పై నిరాధార ఆరోపణలు తగదని టీజీఎస్ఆర్టీసీ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఉన్నతస్థాయి కమిటీ సిఫారసు మేరకే ఏఎఫ్‌సీఎస్‌ను అమలు చేస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. డిజిటల్ టికెటింగ్ కోసం సాంకేతికను అందిపుచ్చుకునేందుకు కేంద్రం రూ.20.97 కోట్లను విడుదల చేసిందని పేర్కొన్నారు. ఏఎఫ్‌సీఎస్ కోసం 2022 నవంబరు 2న టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఇంటెలిజెంట్ టికెట్ యంత్రాల సరఫరా, డిజిటల్ టికెటింగ్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, నిర్వహణకు కావాల్సిన సర్వర్లు, మ్యాన్‌పవర్‌పై 'ఛలో మొబిలిటీకి బాధ్యతలను అప్పగించాలని కమిటీ ప్రతిపాదించినట్లు వివరించారు. బస్సుల్లో యూపీఐ, డెబిట్/క్రెడిట్ కార్డులతో డిజిటల్ పేమెంట్స్, స్మార్ట్‌కార్డ్స్, మొబైల్ టికెట్స్, మొబైల్ బస్‌పాస్ సౌకర్యం కల్పించేందుకు ఈ వ్యవస్థ దోహదపడుతుందన్నారు. మహాలక్ష్మి పథకం అమలుకు మహిళలకు స్మార్ట్‌కార్డ్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందుకు ఛలో మొబిలిటీ అనుభవం ఉపయోగపడుతుందని గుర్తించామన్నారు. దాంతో మార్చి 15న ఛలో మొబిలిటీకి లెటర్ ఆఫ్ ఇంటెంట్(ఎల్‌వోఐ) ఇచ్చామని తెలిపారు. కొన్ని డిపోల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తామని, అన్ని డిపోల్లో అమలుకు మూడు నెలల సమయం పడుతుందని వివరించారు. అసోం, బిహార్ రాష్ట్రాలతోపాటు.. ముంబై, ఇండోర్, జబల్‌పూర్ నగరాల్లో ఈ వ్యవస్థ కొనసాగుతోందని, ఒక్క ముంబైలోనే ఛలో మొబిలిటీ ద్వారా 11 లక్షల స్మార్ట్‌లు జారీ అయ్యాయని పేర్కొన్నారు.

సైబర్ బాధితులకు రూ.31.29 కోట్లు రికవరీ

- టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్

హైదరాబాద్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా మోసపోయిన బాధితులకు రూ.31.29 కోట్ల సొమ్మును రికవరీ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (టీఎస్ఎల్ఎస్ఏ), టీజీసీఎస్‌బీ సంయుక్తంగా తీసుకున్న చర్యల వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీ నుంచి జూన్ 8 వ తేదీ వరకు రెండు లోక్‌అదాలత్‌లతో కలిపి రూ.31.29 కోట్లు రికవరీ చేసినట్లు ఆయన వివరించారు. సైబర్ మోసాలకు సంబంధించి నాలుగునెలల్లోనే కోర్టుల్లో 5,142 పిటిషన్లు నమోదు అయ్యాయని తెలిపారు. సైబర్ నేరాలపై టీజీసీఎస్‌బీ తక్షణమే స్పందిస్తూ బాధితుల సొమ్మును సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా చర్యలు తీసుకుంటున్నదని శిఖాగోయల్ చెప్పారు. సైబర్‌నేరగాళ్లు కొల్లగొట్టిన సొమ్మును బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేస్తున్నప్పటికీ బాధితులకు తిరిగి అందించడంలో ఆలస్యం అవుతోందని ఆయన అన్నారు. ఇలాంటి కేసులను సీఆర్‌పీసీ సెక్షన్ 457 కింద నమోదు చేయడంతో పాటు దర్యాప్తునకు సంబంధించి స్టాండర్డ్ ప్రొసీజర్ (ఎస్‌ఓపీ)లను తయారు చేసి అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీలకు పంపినట్లు శిఖాగోయల్ తెలిపారు.

యువకుడి ఉసురుతీసిన.. ఆన్‌లైన్ బెట్టింగ్

- 3 రోజుల క్రితం ఆత్మహత్యాయత్నం.. ఆస్పత్రిలో ఆదివారం మృతి



భాను(ఫైల్)

రామాయంపేట, జూన్ 16: ఆన్‌లైన్ బెట్టింగ్ ఓ యువకుడి ప్రాణాలు తీసింది. ఈ ఘటన మెదక్ జిల్లా రామాయంపేట మండలం ధర్మారం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన దొమ్మాట భాను(24) డిగ్రీ పూర్తి చేసి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి రూ.2 లక్షల దాకా నష్టపోయాడు. దీంతో మనస్తాపం చెంది మూడు రోజుల క్రితం తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గమనించిన కుటుంబీకులు వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంజిత్ తెలిపారు.

164 కిలోల గంజాయి, 1.65 కిలోల గంజాయి చాక్లెట్లు సీజ్

- వేర్వేరు కేసుల్లో ఏడుగురి అరెస్టు



విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిక పెరుమాళ్, ఏసీపీ శ్రీనివాసరావు

హైదరాబాద్ సిటీ, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఒడిసా నుంచి హైదరాబాద్‌కు గుట్టుగా గంజాయి తరలిస్తున్న రెండు అంతర్రాష్ట ముఠాలకు చెందిన ఆరుగురిని హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 164 కిలోల గంజాయి, మూడు కార్లు, ఓ బైక్, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మి పెరుమాళ్ సీసీఎస్‌లో ఆదివారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. హుమాయున్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ మొత్తంలో గంజాయి దిగుమతి అవుతుందనే సమాచారంతో దాడి చేసిన పోలీసులు ఓ ముఠాను పట్టుకుని వారి వద్ద వంద కిలోల గంజాయిని సీజ్ చేశారు. కామారెడ్డి జిల్లా పిట్లాంకు చెందిన ధారావత్ రవి, మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన సయ్యద్ బహదూర్, ఆనంద్ రామ్‌జీ కదమ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ప్రధాన నిందితుడు ధారావత్ రవి ఇటీవల ఒడిశా వెళ్లి అక్కడ ఓ రైతు దగ్గర 100 కిలోల గంజాయి కొనుగోలు చేశాడు. దానిని 32 ప్యాకెట్లుగా మార్చి బహదూర్, ఆనంద్ రామ్‌జీ సహకారంతో కారులో హైదరాబాద్‌కి తరలించి పోలీసులకు పట్టుబడాడు. మరో కేసులో ఇదే తరహాలో ఒడిసా నుంచి నగరానికి గంజాయి తీసుకొచ్చిన హైదరాబాద్‌కు చెందిన షేక్ సర్వేజ్, అబ్దుల్ రవూఫ్, మహ్మద్ అన్వర్ అరెస్టయ్యారు. వారి నుంచి 64 కిలోల గంజాయిని చేసుకున్నారు. ఆసిఫ్‌నగర్‌కు చెందిన షేక్ పర్వేజ్ గతంలో రాజమండ్రి జైలులో శిక్ష అనుభవించాడు. ఇటీవల బయటికొచ్చిన పర్వేజ్ ఒడిసా వెళ్లి జైలులో అతనికి పరిచయమైన గంజాయి రైతు దీపక్‌ను కలిశాడు. దీపక్ నుంచి 64 కిలోల గంజాయి తీసుకుని రవూఫ్, అన్వర్‌తో కలిసి హైదరాబాద్‌కు తీసుకొచ్చి పోలీసులకు చిక్కాడు. మరో కేసులో యూపీ నుంచి హైదరాబాద్‌కు గంజాయి చాక్లెట్లు తీసుకొచ్చి విక్రయిస్తున్న వ్యక్తిని శేరిలింగంపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద 1.65 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ పరిధిలో పార్టీలు, ఈవెంట్లలో తనిఖీలు చేసిన ఎక్సైజ్ పోలీసులు 8 మత్తు పదార్థాల ప్యాకెట్లను సీజ్ చేశారు.


గంజాయి రహిత రాష్ట్రమే ప్రభుత్వ లక్ష్యం



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

సుల్తానాబాద్, జూన్ 16: డ్రగ్స్, గంజాయిరహిత రాష్ట్రమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క అన్నారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి సమీపంలోని రైస్‌మిల్లులో జరిగిన చిన్నారి హత్యాచారం నేపథ్యంలో ఆదివారం మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి రైస్‌మిల్లును పరిశీలించారు. అనంతరం మంత్రి సీతక్క విలేకరులతో మాట్లాడుతూ గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం మూలంగా రాష్ట్రంలో ఇలాంటి అఘాయిత్యాలు జరుగుతున్నాయని, రెండు రోజుల క్రితం పెద్దపల్లి జిల్లాలో జరిగిన చిన్నారి ఉదంతం అందరి హృదయాలను కలిచివేసిందన్నారు. గంజాయిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించబోతుందని అన్నారు. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలు సేవించిన వారు ఆ మత్తులో అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. రైస్‌మిల్లులో కూడా మత్తు సేవించడం వల్లనే బీహార్‌కు చెందిన కార్మికుడు బాలికను ఎత్తుకెళ్లి చంపేశాడని అన్నారు. తల్లిదండ్రుల వద్ద నిద్రపోతున్న బాలికను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి చంపేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి, తనతోపాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారన్నారు. సీఎం ఆదేశాలతో తాము ఈ ప్రాంతానికి వచ్చామని, బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పోలీస్ అధికారులు తమ పనితనాన్ని మరింత పెంచుకోవాలని, పెట్రోలింగ్ వ్యవస్థను విస్తృతంగా నిర్వహించుకోవాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి మత్తుకు బానిసలైన వారిని గుర్తించి, పనిపాట లేకుండా మత్తులో మునిగితేలుతున్న వారు ఎక్కడ ఉన్నా వెతికిపట్టి వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. నేర ప్రవృత్తి ఉన్న వారిపై నిఘా పెంచాలని, వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తుందన్నారు.

ఘనంగా దుర్గా దేవి ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

కోరుట్ల, జూన్ 16: పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ నిర్మించిన దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించారు. వేదపండితులు పాలెపు రాంశర్మ, వినయ్ శర్మ మంత్రోచ్చారణల మధ్య సాగింది. అర్చకుడు అమ్మవారికి అర్చన అభిషేకం నిర్వహించారు. గణపతి హోమం, చండీహవన కార్యక్రమాలను నిర్వహించగా కాలనీకి చెందిన మహిళలు విష్ణుశాస్త్ర, లలిత శాస్త్ర నామ, దుర్గాద్వాత్రింశ నామ శోత్ర పారాయణం చేశారు. అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు మొక్కులు చెల్లించుకొని అన్న ప్రసాదం స్వీకరించారు.

ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య

మానకొండూర్, జూన్ 16: మండలంలోని కెల్లేడు గ్రామానికి రావుల చంద్రమౌళి (55) అనే వ్యక్తి ఆదివారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రమౌళి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం తన పొలం వద్ద ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారిపై హత్యాచార ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్న ప్రభుత్వం

- బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం
- రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క



ఘటనపై సీపీ ద్వారా వివరాలు తెలుసుకుంటున్న మంత్రులు

సుల్తానాబాద్, జూన్ 16: సుల్తానాబాద్ రైస్ మిల్లుల ప్రాంతంలో ఆరేళ్ల చిన్నారిపై హత్యా చార ఘటనను రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సుల్తానాబాద్ ప్రాంతంలోని ఓ రైస్ మిల్లులో జరిగిన ఘటనను తెలుసుకోవడానికి మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు విజయరమ ణారావు, మక్కాన్‌సింగ్ తదితరులు ఆదివారం సుల్తానాబాద్‌కు వచ్చారు. ఘటనా స్థలాన్ని, రెండు రైస్ మిల్లులను పరిశీలించారు. కార్మిక దంపతులు నిద్రించిన స్థలాన్ని, నిందితుడు చిన్నారిని భుజాన వేసుకొని ఎత్తుకుపోయిన దారిని, నేర ప్రదేశాన్ని, మృతదేహం పడేసిన స్థలాన్ని వారు పరిశీలించారు. నేర ఉదంతం, నిందితుడిని పట్టుకున్న వైనం గురించి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసు, పెద్దపల్లి డీసీపీ చేతన, ఏసీపీలు రమేష్, కృష్ణ తదితరులు మంత్రులకు వివరించారు. అనంతరం మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు విలేకరులతో మాట్లాడుతూ మిల్లులో పనిచేస్తున్న దంపతుల ఆరేళ్ల పాపను నిద్రలో నుంచి ఎత్తుకెళ్లిన నిందితుడు అత్యాచారం చేసి, హత్య చేసిన సంఘటన అందరినీ కలచివేసిందని, ఇది మానవ ప్రపంచం క్షమించరానిదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా వ్యవహరించిందని, సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ నిందితుడుని కఠినంగా శిక్షించేలా, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ఆదేశాలు జారీచేశారన్నారు. ఆరేళ్ల పసిపాపను అతిక్రూరంగా చంపిన వ్యక్తి బీహార్‌కు చెందినవాడని, ఈ సంఘటన జరిగిన వెంటనే పోలీసులు అప్రమత్తమై పెద్దఎత్తున తనిఖీలు చేశారని, చివరకు నిందితుడిని పట్టుకున్నారని మంత్రి వివరించారు. చిన్నారిని ఎత్తుకుపోయిన గంటలోనే అత్యాచారం, హత్య జరిగిపోయిందని, అయినా ఆ గంట సమయంలో కూడా పెద్దఎత్తున గాలింపు చర్యలు, పాప ఆచూకీ ప్రయత్నాలు జరుగుతున్న సందర్భంలోనే చిన్నారి మృతదేహం లభ్యమైందని, ఇది అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో సంఘటన సమాచారాన్ని తెలుసుకోవడానికి సోదరి మంత్రి సీతక్కతో కలిసి తాను సుల్తానాబాద్ వచ్చామని తెలిపారు. సంఘటన స్థలాన్ని స్వయంగా చూశామని, జరిగిన ఘోరం గురించి సీపీ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నామని అన్నారు. అయితే ఘటన జరిగిన తర్వాత ఎక్కడా కూడా ఆలస్యం కాకుండా పోలీసులు పాప ఆచూకీ కోసం ప్రయత్నించారని, కానీ దురదృష్టవశాత్తు కిరాతకంగా చిన్నారి హత్యకు గురైందని అన్నారు. ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని వెనువెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

● **నిందితుడిపై చట్టపరంగా శిక్ష..**

చిన్నారిని అతికిరాతకంగా చంపిన మానవ మృగానికి చట్టపరంగా తగిన శిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ మేరకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అందుబాటులో ఉన్న ఆధారాలతో చట్టపరంగా నిందితుడిపై చర్యలకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హత్యకు గురైన చిన్నారి తల్లిదండ్రులను కూడా కలిసి వారి నుంచి వివరాలు తెలుసుకుంటామని చెప్పారు.

● **ప్రభుత్వ పరంగా చేయూత..**

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, ప్రభుత్వం ద్వారా అందవలసిన ప్రయోజనాలను వారికి కల్పిస్తామని మంత్రులు శ్రీధర్‌బాబు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు ఆధ్వర్యంలో మిల్లు ఓనర్‌తో తక్షణ సాయంగా ఐదున్నర లక్షల రూపాయలు ఇప్పించారని, అలాగే ప్రభుత్వం ద్వారా తక్షణ ఎక్స్‌గ్రేషియా కింద మరో రెండున్నర లక్షల రూపాయలను ఇస్తున్నామని వివరించారు. దాంతో పాటు బాలిక తండ్రికి ప్రభుత్వ పరంగా ఉద్యోగ అవకాశం కల్పిస్తామని, వారి ఏడాది వయస్సు గల మరో చిన్నారి భవిష్యత్తుకు సంబంధించిన బాధ్యతలను కూడా ప్రభుత్వం చూస్తుందని వివరించారు. కాగా మంత్రుల వెంట ఎమ్మెల్యేలు విజయరమణారావు, మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్, రామగుండం సీపీ శ్రీనివాసు, డీసీపీ చేతన, పెద్దపల్లి, రామగుండం ఏసీపీలు కృష్ణ, రమేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్‌రావు, అన్నయ్యగౌడ్, పన్నాల రాములు, సారయ్యగౌడ్, మహేందర్, సతీష్, అబ్బయ్య, కిషోర్, రైస్‌మిల్లర్లు అశోక్, పల్లా మురళి, కేశవరావు, మారుతి, ప్రసాద్, రాజేశ్ ఉన్నారు.

నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు

- ముస్తాబైన బిజిగిరిషరీఫ్ దర్గా
- మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు



ఉత్సవాలకు ముస్తాబైన సయ్యద్ ఇంకుషావళి దర్గా

జమ్మికుంట రూరల్, జూన్ 16: మండలంలోని బిజిగిరిషరీఫ్‌లో బక్రీద్ సందర్భంగా ప్రారంభమయ్యే ఉర్సు ఉత్సవాలకు హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి దర్గా ముస్తాబైంది. కులమతాలకతీతంగా పెద్ద సంఖ్యలోభక్తులు దర్గాను సందర్శించి ప్రార్థనలు చేయనున్నారు. పవిత్ర మక్కాను సందర్శిస్తే ఎంతటి పుణ్యం ప్రాప్తిస్తుందో ఇంకుషావళి దర్గాను సందర్శిస్తే అంతటి పుణ్యం దక్కుతుందని పూర్వీకులు చెప్పేవారు. ఇంకుషావళి దర్గాలో సోమవారం నుంచి బుధవారం వరకు ఉర్సు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం ముతావళి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

● **దర్గా ప్రాశస్త్యం..**

బిజిగిరిషరీఫ్ దర్గాను 11వ శతాబ్దంలో నిర్మించారు. 864ఏళ్ల సుదీర్ఘ చరిత్ర గల దర్గాలో హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి రహ్మతుల్లాహ్ అలై, ఆయన సోదరుడు హజ్రత్ సయ్యద్ అజ్మత్‌షావళి, వీరి కుమారులు హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావళి, హజ్రత్ సయ్యద్ అక్బర్‌షావళి సమాధులున్నాయి. జమ్మికుంట పట్టణానికి తొమ్మిది కిలోమీటర్ల దూరంలో విశాలమైన గుట్టలు, ప్రకృతి రమణీయతల ప్రాంతంలో ఈ దర్గా ఉంది. ఇస్లాంతో పాటు అల్లాహ్ సందేశాన్ని దివ్య ఖురాన్‌లోని సూక్తులను వివరిస్తూ అరబ్ దేశం నుంచి వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ హజ్రత్ ఇంకుషావళి బిజిగిరిషరీఫ్‌కు చేరుకున్నాడు. మానవత్వమే విశ్వమతమని చాటి ఇంకుషావళి జీవితకాలం మొత్తాన్ని ఇక్కడే గడిపారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని ఏటా జిల్‌హజ్ మాసంలో 17/06/2024 నుంచి మూడు రోజుల పాటు ఉర్సు నిర్వహిస్తారు. నిష్ఠతో ఉత్సవాల్లో పాల్గొనే భక్తుల కోర్కెలు ఇంకుషావళి తీరుస్తారని ప్రసిద్ధి.

● **ఉత్సవాల్లో భాగంగా..**

ఉర్సు ఉత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం గుసుల్ షరీఫ్ కార్యక్రమం నిర్వహిస్తారు. దర్గా ముతావళి మహ్మద్, దర్గా కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో చాదర్‌గుల్ కార్యక్రమంలో భాగంగా దర్గా ముజా వర్లు చాదర్లతో సమాధులను అలంకరిస్తారు. బక్రీద్ పర్వదినంలో ముఖ్య ఘట్టమైన షరీఫ్(గంధలేపనం)కు మొళ్లపల్లె, పెద్ద బిజిగిరిషరీఫ్ గ్రామాల నుంచి మేళతాళాల మధ్య సంధల్‌ను ఊరేగింపుగా తీసుకువచ్చి సమాధులకు అలంకరిస్తారు. మహ్మద్ ప్రవక్త ఉపదేశాలను ఆలపిస్తూ ఖవ్వాలి జరుపుతారు. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన పర్వీన్ షాహదతి, నాందేడ్‌కు చెందిన మహ్మద్ సలీమ్‌పాషా బృందం ఖవ్వాలి ఆలపించనున్నారు.

● **దర్గా కమిటీ ఆధ్వర్యంలో..**

దర్గా కమిటీ ఆధ్వర్యంలో దర్గా, మినార్లు, చారిత్రక కట్టడాలకు రంగులు వేయించారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, వైద్యం, విద్యుత్, వసతి సౌకర్యాలను దర్గా కమిటీ సభ్యులు ఆదివారం పరిశీలించారు. మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ కనుమళ్ల విజయ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ తదితరులు హాజరుకానున్నారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య



సంతోష్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, జూన్ 16: ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో పచ్చకాంతుల సంతోష్ (35) అనే పురోహితుడు ఆదివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు.. సంతోష్ గ్రామంలో పురోహితం చేస్తూ భార్యాపిల్లలను పోషిస్తుండేవాడు. ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న సంతోష్ జైలు నుంచి బయటకు వచ్చి హైదారాబాద్‌లో ఉంటున్నాడు. అక్కడ పురోహితం చేస్తూ ఒంటరిగా ఉంటూ జల్సాలకు అలవాటు పడ్డాడు. దీంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవడంతో పాటు కుటుంబ సభ్యులతో గొడవలు జరుగుతున్నాయి. పలు మార్లు పంచాయితీ నిర్వహించి పద్ధతి మార్చుకోవాలని పెద్దలు మందలించినా మార్పు రాలేదు. తల్లిదండ్రుల నుంచి వచ్చే ఆస్తి విషయంలో సంతోష్‌కు ఆ కుటుంబ సభ్యులతో తగాదా చోటు చేసుకుంది. ఆదివారం హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వచ్చిన ఆయన కుటుంబ సభ్యులతో గొడవకు దిగాడు. భయంతో కుటుంబ సభ్యులు పాత ఇంటి నుంచి కొత్త ఇంటికి వెళ్లిపోయారు. ఓ వైపు ఆర్థిక ఇబ్బందులు, మరో వైపు కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన సంతోష్ పాత ఇంట్లో దూలానికి ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

రంగరాయిని చెరువు ఆక్రమణ

- 30 ఎకరాల్లో సాగు - మిగిలింది 20 ఎకరాలే
- సంరక్షించాలని తండావాసుల విజ్ఞప్తి

కోనరావుపేట, జూన్ 16 : చెరువులు, కుంటల సంరక్షణకు ప్రభుత్వాలు చర్యలు చేపడుతుంటే కొంతమంది అక్రమార్కులు ఆ భూములను కబ్జా చేస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సర్వే చేసినట్లు చేసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కోనరావుపేట మండలం వట్టిమల్ల - కమ్మర్ పేట తండాల సరిహద్దులో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో రంగరాయిణి చెరువు ఉండేది. ఈ చెరువు పూర్తిగా నిండితే 150 ఎకరాలకు సాగునీరు అందుతుంది. సాగుకు ఉపయోగపడే చెరువు భూమిని కొంతమంది ఆక్రమించి చెరువు మధ్యలో బోర్లు వేసి పంటలు సాగు చేస్తున్నారు. తండావాసులు అధికారులకు ఫిర్యాదు చేస్తే నామమాత్రంలో సర్వే చేసి చేతులు దులుపుకుంటున్నారు. గత ప్రభుత్వంలో కొంతమంది ప్రజాప్రతినిధులు సుమారు 30 ఎకరాల వరకు ఆక్రమించి సాగు చేశారని తండావాసులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతానికి చెరువు 20 ఎకరాలో మాత్రమే మిగిలిందని పేర్కొంటున్నారు. మిగతా చెరువును కూడా ఆక్రమించుకునేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నట్టు తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, రంగరాయిని చెరువును సంరక్షించాలని, చెరువు భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని కమ్మరిపేట తండా వాసులు కోరుతున్నారు.



వట్టిమల్ల కమ్మరిపేట తండా శివారులోని రంగరాయిని చెరువు



చెరువు ఆక్రమించి సాగు చేస్తున్న భూమి

ఆక్రమణకు గురవుతున్న చెరువు

- పంతులు నాయక్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్



రంగరాయిని చెరువును కొంతమంది ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారు. చెరువు విస్తీర్ణం 50 ఎకరాల వరకు ఉండేది. ఇప్పుడు 10 ఎకరాలే మిగిలింది. అధికారులు సర్వే చేసి చెరువు హద్దులు పెట్టాలి.

చెరువులోనే బోర్లు వేసి సాగు

- బిలియా నాయక్, రైతు, కమ్మరిపేట



రంగరాయిని చెరువులో ఏకంగా బోర్లు వేసి భూమిని ఆక్రమించుకొని కొంతమంది సాగు చేస్తున్నారు. అధికారులకు చెప్పినా హద్దురాళ్ల ఏర్పాటు చేయడం లేదు. ఇప్పటికైనా స్పందించి హద్దురాళ్ల ఏర్పాటు చేసి చెరువును సరంక్షించాలి.

హద్దులు నిర్ణయించాలి

- రాజు నాయక్, కమ్మరిపేట తండా



కలెక్టర్ స్పందించాలి. రంగరాయిని చెరువు భూమికి హద్దులు నిర్ణయించాలి. ఈ చెరువులో నీరు ఉంటే సుమారు 150 ఎకరాలకు సాగు నీరు అందుతుంది. చెరువులో నీరు నిలిస్తే గ్రామంలో భూగర్భ జలాలు పెరుగుతాయి.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఇల్లంతకుంట, జూన్ 16: మండలంలోని రేపాక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 2003-2004 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులంతా ఒక్క చోట చేరారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు రాంరెడ్డి, రాజగోపాలచారి, రాజయ్య, తిరుపతిరెడ్డి, మల్లేశం, పూర్వవిద్యార్థులు సురేందర్‌రెడ్డి, ఆంజనేయులు, హకీం, కమలాకర్, తిరుపతిరెడ్డి, ప్రసాద్, అనీల్, కనకలక్ష్మి, అనిత, మమత, సంతోష పాల్గొన్నారు.

వేములవాడలో ఫొటో గ్రాఫర్ల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

వేములవాడ టౌన్, జూన్ 16 : అకారణంగా ఫొటోగ్రాఫర్‌పై దాడిచేసి గాయపర్చడంపై వేములవాడ రూరల్ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఫొటోగ్రాఫర్‌పై అకారణంగా దాడి బాధాకరమన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దానే వేణు, మహంకాళి బాబు, వేణు, నాగరాజు, ప్రభాకర్, శ్రీకాంత్, సందీప్ తదితరులు ఉన్నారు.

మొక్కల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, జూన్ 16: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేశ్ ఆదివారం మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని పేర్కొన్నారు. జామ, దానిమ్మ, మల్లె, గులాబి, మందార, గన్నేరు, మునగ తదితర రకాలకు చెందిన సుమారు 525 మొక్కలను అందజేసినట్లు చెప్పారు. మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న మిత్రులు

ఎల్లారెడ్డిపేట, జూన్ 16: ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలోని ఇటీవల చేపల వేటకు వెళ్లి విద్యుదాఘాతంతో మృతి చెందిన చిన్న నాటి స్నేహితుడు ముత్యాల బాలకృష్ణ కుటుంబానికి తోటి మిత్రులు పోగు చేసిన రూ.70 వేల నగదును ఆదివారం అందజేశారు. మండలంలోని బండలింగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన బాలకృష్ణ స్నేహితులు ఆయన కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. తల కొంత డబ్బులు పోగు చేసి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు తిరుపతి, కిషన్, అంజిరెడ్డి, భాస్కర్, ప్రవీణ్, ఎల్లం, రాజు, బాలకిషన్, దత్తాద్రి, రమేశ్‌రెడ్డి, బాలనర్సు, సంతోష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాల కేంద్రం చైర్మన్‌గా లక్ష్మారెడ్డి

కోనరావుపేట, జూన్ 16 : కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో పాల కేంద్రం చైర్మన్‌గా జిల్లెల్ల లక్ష్మారెడ్డి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా మోతే రాజిరెడ్డి, మారుపాక చంద్రయ్య, మహిపాల్ రెడ్డి, ప్రభాకర్, పర్శరాములు, మారుపాక రాజయ్య, చిన్న మైపాల్ రెడ్డి, ఎ.రాములు, ఏరెడ్డి వెంకటరెడ్డిలు ఎన్నికయ్యారు.

సౌండ్ బాక్స్‌లు అందజేత

కోనరావుపేట, జూన్ 16 : కోనరావుపేట మండల కేంద్రంలోని 2023-24 విద్యా సంవత్సరంలో 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పాఠశాల విడిచి వెళ్లే ముందు పాఠశాలకు కానుకగా సౌండ్ బాక్స్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వీర్నపల్లి, జూన్ 16 : వీర్నపల్లి మండలం కేంద్రంలోని లాల్‌సింగ్‌తండా, అడవిపదిర వడ్డెర కాలానికి చెందిన వేముల రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల నాయకులు ఆదివారం పరామర్శించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి తన వంతుగా రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు పణి శివరామకృష్ణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్‌నాయక్, పార్లమెంట్ గిరిజన కోఆర్డినేటర్ భూక్య గజన్ లాల్, భూక్య రామ్‌రెడ్డి, భూక్యా గంగారెడ్డి, భూక్య రవి, భూక్య హర్సింగ్, భూక్యా రవి, భూక్య దేవ్ సింగ్, ఉత్తం అంజయ్య, చింతలరాణం శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం కార్యవర్గం

ముస్తాబాద్, జూన్ 16 : ముస్తాబాద్ మండలం గూడెం గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బొప్ప సత్తయ్య, అధ్యక్షుడిగా బొప్ప నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా బొప్ప విష్ణు, ఉపాధ్యక్షులుగా బొప్ప చిన్న వెంకటయ్య, బొప్ప శంకరయ్య, కోశాధికారిగా బొప్ప లక్ష్మీరాజం, సహాయ ప్రధాన కార్యదర్శిగా బొప్ప తిరుపతి, బొప్ప తడకపెల్లి తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా బొప్ప రాజయ్య, బొప్ప నిరంజన్, బొప్ప శ్రీనివాస్, బొప్ప సురేందర్, బొప్ప నారాయణ ఎన్నికయ్యారు. మాజీ అధ్యక్షుడు మాజీ బొప్ప శ్రీధర్ అభినందించారు.

మాల సంఘం కార్యవర్గం

కోనరావుపేట, జూన్ 16 : కోనరావుపేట మండలం సుద్దాల గ్రామ మాల సంఘం కార్యవర్గాన్ని ఆదివారం అంబేడ్కర్ సంఘం భవనంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెరవెల్లి రాజయ్య, ఉపాధ్యక్షుడిగా రవీందర్, ప్రధాన కార్యదర్శి మహిపాల్, కార్యవర్గ సభ్యులుగా టేకుమల్ల మురళి, కిషన్, నాగరాజు, జగన్, తిరుపతి, రాజు ఎన్నికయ్యారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

మానకొండూర్, జూన్ 16 : మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన దాసరి తిరుపతి అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన అనిల్ ఆదివారం దాడికి పాల్పడడంతో కేసు నమోదు చేశామని సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. గ్రామంలోని పెద్దమ్మ ఆలయం వద్ద తిరుపతికి, అనిల్‌కు వాగ్వాదం జరిగిందని చెప్పారు. దీంతో అనిల్ తిరుపతిని ఇటుకతో తలపై కొట్టి గాయపర్చాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ముదిరాజ్‌లు రాజకీయంగా చైతన్యం కావాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బండ ప్రకాష్

వేములవాడ టౌన్, జూన్ 16 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్‌లు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని, చట్టసభల్లో ప్రాముఖ్యతను చాటుకునేలా ముందుకు సాగాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. వేములవాడ పట్టణంలోని మూలవాగు బ్రిడ్జి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముదిరాజ్ సంఘం భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం తన వంతు సహకార్ని అందిస్తానన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడలో పలు కుల సంఘాలకు సంబంధించిన సత్రాలు ఉన్నాయని, రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ముదిరాజ్ సత్రం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఆయనను సన్మానించారు. రాష్ట్ర, పట్టణ, మండల ముదిరాజ్ సంఘం నాయకులు ఉన్నారు.

- వేములవాడ ముదిరాజ్ సంఘం ప్రారంభానికి వచ్చిన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ వేములవాడ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అద్దాల మండపంలో అర్చకులు ఆశీర్వచనం, ఆలయ ఈవో రామకృష్ణ రాజన్న ప్రసాదాన్ని అందజేశారు.

వైభవంగా శత చండీయాగం

ఎల్లారెడ్డిపేట, జూన్ 16: ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని బాలత్రిపుర సుందరి ఆలయ వార్షికోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వేద పండితుడు రాచర్ల రఘురామశర్మ ఆధ్వర్యంలోని పురోహితులు కుంకుమ పూజలు, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య శత చండీయాగం చేపట్టారు. మహిళలు, దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సాయంత్రం హంపీ పీఠాధీశులు విద్యారణ్య భారతీస్వామి ఆధ్యాత్మిక ప్రవచనలు నిర్వహించారు. ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. ఈ నెల 17న పూర్ణాహుతి, కుంభాభిషేకం నిర్వహించనున్నామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, రాచర్ల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సభ్యులు వెంకటరాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి, జైపాల్‌రెడ్డి, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు మొక్కులు



మొక్కులు చెల్లించుకుంటున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు

వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, పిల్లాపాపలను చల్లంగా చూడాలని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు బొప్పాపూర్, వెంకటాపూర్ తదితర గ్రామాల్లోని వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సామూహిక వన భోజనాలు చేశారు. ఆయా కుల సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై శేఖర్‌రెడ్డి

ముస్తాబాద్, జూన్ 16: యువత అన్ని రంగాల్లో రాణించాలని ముస్తాబాద్ ఎస్సై శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పోతుగల్‌లో పదిహేను రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ ఆదివారం ముగిసింది. ఫైనల్ గెలుపొందిన బ్రదర్స్ క్లబ్ జట్టుకు ఎస్సై శేఖర్‌రెడ్డి బహుమతులను దజేశారు. ఈ సందర్భంగా క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పేద విద్యార్థిని శ్రీజ ఆర్థిక స్థితి బాగోలేక పోవడంతో ఆమెకు రూ.5వేలు అందజేశారు. కాంగ్రెస్ నాయకుడు ఉచ్చిడి బాల్‌రెడ్డి రూ.2 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో కోల కృష్ణగౌడ్, ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్‌గౌడ్, గజ్జెల రాజు, కిట్టు, గాడిచర్ల శ్రీనివాస్, జనార్దన్, భాను, నాని, తిరుపతి, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సుభాష్‌నగర్, జూన్ 16: రెండు సంవత్సరాలుగా తమకు రావాలసిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని తెలంగాణ సివిల్ కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు లక్షల రూపాయల బిల్లులు కూడా పాస్ కావడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాం నుంచే బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా బిల్లులు పాస్ కావడం లేదన్నారు. 30 ఏళ్లలో ఇలాంటి పరిస్థితి ఏనాడు రాలేదన్నారు. అన్ని రకాల కాంట్రాక్టర్లు బిల్లులు రాక, ఇంట్లోవాళ్ల బంగారం తాకట్టుపెట్టి పనులను పూర్తి చేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కాంట్రాక్టర్ల పాత్రకూడా ఉందన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి కాంట్రాక్టు పనులు చేసిన వారి బిల్లులు చెలించి, స్థానికులను ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కొందరు కాంట్రాక్టర్లు ఆత్మ హత్యకు పాల్పడ్డారని తెలిపారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్థికమంత్రికి విజ్ఞప్తి చేశారు.

పవర్‌లూం కార్మికులకు పని కల్పించాలి

గంగాధర, జూన్ 16: పవర్‌లూమ్స్ పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు పని కల్పించాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ డిమాండ్ చేశారు. మండలంలో తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం అధ్యక్షురాలు సునీత, గర్షకుర్తి వస్త్రోత్పత్తి వ్యాపారులు, కార్మిక, పద్మశాలీ సేవాసంఘం ఆధ్వర్యంలో నేతన్నల వెతలపై ఆదివారం చర్చగోష్టి నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ జీయో టాగ్ విధానంతో నిమిత్తం లేకుండా పవర్ లూమ్స్ పరిశ్రమలలో పని చేసే ప్రతి చేనేత, పవర్ లూమ్స్ కార్మికులకు ప్రభుత్వం చేతినిండా పని కల్పించాలని డిమాండ్ చేశారు. గత ఎనిమిది నెలలుగా పవర్ లూమ్స్‌పై వస్త్రోత్పత్తులు నిలిపోయి పవర్‌లూమ్స్ యాజ మానులు, ఆసాములు, కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పనులు లేక అవస్థపడుతున్న కార్మికులకు పరిశ్రమలకు పనులు కల్పించేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సంక్షభంలో ఉన్న వస్త్ర పరిశ్రమ, పవర్ లూమ్స్‌పై విజిలెన్స్ దాడులు జరగకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకెళుతామని, పనులు లేక అవస్థలు పడుతున్న నేతకా ర్మికులకు పనులు కల్పించే విధంగా చర్యలు చేపడతామని భరోసా కల్పించారు. చేనేత, పవర్ లూమ్స్ పరిశ్రమల బాగోగులు తెలుసుకోవడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఐక్యవేది క పక్షాన పర్యటిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికుల ఇబ్బందులు సమస్యలను ఒక నివేదికగా తయారు చేసి ప్రభుత్వానికి నివేది స్తామన్నారు. త్రిష్ట పథకం ప్రభుత్వం ఎనిమిది నెలలుగా డబ్బులు జమచేయక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఈ పథకాన్ని ప్రభుత్వం యథావిధిగా కొనసాగించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నేతన్న భరోసా పథకం కింద పనులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేనేత ఐక్యవేదిక నాయకులకు ఇచ్చిన హామీ అమలు చేసేవరకు ప్రభుత్వ వెంటపడుతామని తెలిపారు. కార్యక్రమంలో చేనేత రాష్ట్ర ఐక్యవేదిక రాష్ట్ర, జిల్లాల నాయకులు చిందం అంకారపు సునిత, సదానందం, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మైసయ్య, ఆశన్న, శ్రీనివాస్, రంజీవి, భాస్కర్, నారాయణ, శారద, రమాదేవి, పద్మ, రాజమౌళి పాల్గొన్నారు.

యారన్ సబ్సిడీ యథావిధిగా అందించాలి



టెక్స్‌టైల్ పార్కు ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

సిరిసిల్ల, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): యారన్ సబ్సిడీ యథావిధిగా అందించాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ అన్నారు. ఆదివారం తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి టెక్స్‌టైల్ పార్కు గేటు ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు అందించే యారన్ సబ్సిడీ రూ.1.42 పైసల్లో 30 పైసలు తగ్గించడం సరికాదన్నారు. కార్మికులకు మేలు చేస్తామని చెప్పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, మరోవైపు కార్మికులకు నష్టం కలిగించే విధానాలను అవలంబించడం దుర్మార్గమని అన్నారు. యారన్ సబ్సిడీ గతంలో ఇచ్చినట్లు మీటరుకు రూ.1.42 పైసలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలను కొనసాగించాలని అన్నారు. యారన్ సబ్సిడీ సమస్య పరిష్కరించని పక్షంలో టెక్స్‌టైల్ పార్కులో పనులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్ పార్కు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్, అక్కల శ్రీనివాస్, జెల్ల సదానందం, సుంకటి మహేష్, దూస రాజమ ల్లు అంజనేయులు, సంపత్, రాజశేఖర్, శ్రీకాంత్, వెంకటేష్ భాస్కర్, నరేష్, అశోక్, అంబదాస్, రాజేష్, కనకయ్య రంగయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

చిగురుమామిడి, జూన్ 16: ప్రజా సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనకు ప్రజా సేవ చేయడానికి చక్కటి అవకాశం ఇచ్చారని, తానే స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు విని పరిష్కారిస్తానని అన్నారు. నియోకవర్గంలోని అన్ని మండలాల్లో ఇదే విధంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తానని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని, రాజకీయాలకు అతీతంగా అందరికీ సేవలందిస్తానన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చి దిద్దుతానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ గీకురు రవీందర్, కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారయణరెడ్డి, సాంబారి బాబు, కర్ణకంటి మంజులారెడ్డి, ముప్పిడి దేవేందర్‌రెడ్డి, పోలు స్వప్న, పచ్చిమట్ల లక్ష్మి, ఓరుగంటి భారతిదేవి, రాములు పాల్గొన్నారు.

'మా' అనాథ వృద్ధాశ్రమంలో ఫాదర్స్ డే

గంభీరావుపేట, జూన్ 16: ఫాదర్స్‌డే సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆశ్రమ నిర్వాహకుడు మల్లుగారి నర్సయ్య గౌడ్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్న బిడ్డల భవిత కోసం పరితపించే కొంతమంది తండ్రులు చరమాకంలో ఒంటరవుతున్నారని, అలాంటివారికి అండగా నిలిచే అదృష్టం కలిగినందుకు సంతోషంగా ఉందని అన్నారు.

ఘర్షణలో ముగ్గురికి గాయాలు

- అంతిమ యాత్రలో తలెత్తిన వివాదం

తంగళ్లపల్లి, జూన్ 16: అంతిమయాత్రలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసిన సంఘటన తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బత్తుల సుమన్(32) ఆదివారం గుండె పోటుకు గురై మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ జూపెల్లి వెంకట్రావు వద్ద బత్తుల సుమన్ సూపర్ వైజర్‌గా పని చేసేవాడు. గ్రామంలో నిర్వహిస్తున్న సుమన్ అంత్యక్రియల్లో కాంట్రాక్టర్ వెంకట్రావు ఆయన సోదరుడు రాజేశ్వరావు పాల్గొన్నారు. అంతిమ యాత్ర కొనసాగుతుండగా అదే గ్రామానికి చెందిన అజయ్‌రావు ఇంటి వద్దకు చేరుకోగానే కావాలనే తన ఇంటి వద్ద ఆపి వెంకట్రావు, రాజేశ్వర్‌రావు డప్పు కొట్టిస్తున్నారని ఆగ్రహించడంతో వివాదం తలెత్తింది. అనంతరం వెంకట్రావు, రాజేశ్వరావు ఇంటిపైకి వెళ్లడంతో ఘర్షణకు దారి తీసింది. రాజేశ్వరావుపై దాడికి అజయ్‌రావు యత్నిస్తుండగా అడ్డుకునే క్రమంలో వెంకట్రావు చేయి చిటికెన వేలు విరిగింది. రాజేశ్వర్‌రావుకు, డ్రైవర్ కృష్ణకు స్వల్ప గాయాలయ్యాయి. దళితుడి అంతిమ యాత్ర తన ఇంటి ముందు ఆగిందని అజయ్‌రావు వివాదం సృష్టించడంపై గ్రామంలో నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఈ సంఘటనపై ఇరువర్గాలు తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాయి. ఇరు వర్గాలు ఫిర్యాదుతో విచారణ చేపట్టినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు

మెట్‌పల్లి రూరల్, జూన్, 16 : ప్రభుత్వ అనుమతులు లేకుండా అధిక మొత్తంలో మద్యం బయట ప్రైవేటు వ్యక్తులకు సరఫరాల చేసిన, నిల్వ చేసి న, విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ వి నోద్‌రాథోడ్ హెచ్చరించారు. ఆదివారం మండలంలోని రాజేశ్వరరావుపేట గ్రామ శివారులో అక్రమంగా దాబ నిర్వహిస్తూ అందులో మద్యం నిల్వ చేసిన వచ్చిన వారికి అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారరని సమాచారం మేరకు ఎక్సైజ్ సీఐ ఆదేశాల మేరకు ఎస్సై లక్ష్మణ్‌కుమార్ దాడులు నిర్వహిం చారు. దాబాలో నిల్వ ఉంచిన సుమారు రూ. 5వేల విలువ గల మద్యంను స్వాధీనం చేసుకోని నిర్వాహకుడు అరేళ్ల చిన్నరాజాగౌడ్ (బొర్రన్న)పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తికి మూడు మద్యం సీసాలకన్నా ఎక్కువ అమ్మకూడదన్నారు. ఈ కార్య క్రమంలో ఎక్సైజ్ హెచ్ కానిస్టేబుల్ అబ్దుల్ మహిద్, కానిస్టేబుల్ రాంచందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఒకరికి తీవ్ర గాయాలు

శంకరపట్నం, జూన్ 16: శంకరపట్నం మండలం లింగాపూర్‌లో ట్రాక్టర్ ఇంజన్ పెద్ద టైర్ పై నుంచి పోయిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఎడ్ల సమ్మయ్య తన ఇంటి ముందు ఉన్న ట్రాక్టర్‌ను, ఇంజన్ టైర్ పక్కన ఉంచి స్టార్ చేశాడు. గేర్‌లో ఉన్న ట్రాక్టర్ ముందుకు కదిలి ట్రాక్టర్ టైర్ ప్రమాదవశాత్తు సమ్మయ్యపై నుంచి పోయిందని తెలిపారు. ఈ ఘటనలో సమ్మయ్యకు తీవ్ర గాయాలు కాగా హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వీణవంక ,జూన్ 16: మండలంలోని రెడ్డిపల్లి గ్రామం లో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అక్రమంగా మానేరు వాగు నుంచి ఇసుక రవాణ చేస్తున్న మూడు ఇసుక టాక్టర్లను ఎస్సై తోట తిరుపతి పట్టుకొని కేసులు నమోదు చేశారు. ఈ మేరకు ట్రాక్టర్ డ్రైవర్లు ఓరేం సుగుణకర్, రెడ్డిమల్ల రాజయ్య, రాజు, ఓరేం అమృతయ్య, ప్రదీప్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు.